నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 17 జూన్ 2025







# 'ప్రైవేటు' దోపిడీ

**అధిక ఫీజులు.. వసతులు కరువు**

**షాపులుగా మారిన పాఠశాలలు**

**ప్రైవేటు స్కూళ్లలో దోపిడీ**

**పాఠశాలల్లో జోరుగా పుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలు**

**వి.కోట, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల, కార్పొరేట్ యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు.బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం,టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల, కార్పొరేట్ యాజమాన్యాలు నిబంధనలను అతిక్రమిస్తున్నాయి. స్కూల్‌లోనే పుస్తకాలు కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు ఏకంగా స్కూళ్లల్లోనే స్టాల్స్ ఏర్పాటు చేశారు. బుక్స్ మాత్రమే కాదు.. యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని అంటున్నారు. దీంతో పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం, టై, బెల్టుల అమ్మకాలతో పాఠశాలల దుకాణాలను మరిపిస్తున్నాయి. ప్రైవేటు బడుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు.. నర్సరీ మొదలుకొని పదోతరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిబంధనలను భేఖాతరు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**అధిక ఫీజులు.. వసతులు కరువు...**

నియోజవర్గంలోని ఆయా మండలాల్లో ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించటంలో నిర్లక్ష్యం

మిగతా 8లో

## పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యతగా

# గడువు లోపు పరిష్కారం చూపాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 307 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంనకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, తాగునీటి సౌకర్యం కల్పించి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్ధాయి వరకు ఆర్డీఓలు తహసీల్దారులు, ఎంపిడిఓల వీడియోకాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ

మిగతా 2లో



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో...

# అలసత్వం వద్దు : ఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం నగరంలోని స్ధానిక ఏఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజ శేఖర చిత్తూరు సబ్ - డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఫిర్యాదులను స్వీకరించారు. ఎస్పీ మాట్లాడుతూ మణికంఠ చందోలు ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## టీటీడీ ప్రతిష్ఠ మరింత పెంచేలా

# ఢిల్లీ ఎస్వీ కళాశాల

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

**శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మెన్ గా బీఆర్ నాయుడు ఎంపిక**

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:**

టీటీడీ ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీవేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహంలో టిటిడి ఈఓ జె. శ్యామలరావు, గవర్నంగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మెన్‌గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. గవర్నింగ్ బాడీ ఛైర్మెన్‌గా ఎంపికైన టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు. ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్న టిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో జె. శ్యామలరావుకు టిటిడి ఛైర్మెన్ సూచించారు. ఎస్వీకళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్

మిగతా 8లో



## దేవస్థానంలో నేడు అక్షరాభ్యాసం -ఈఓ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈనెల బుధవారం ఉదయం 9 గంటలకు మేధా గురుదక్షిణా మూర్తి స్వామి సన్నిధానం వద్ద సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడును అని శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## పాఠశాలకు విద్యా సామగ్రి పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం కుక్కల గుంట గ్రామం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల లో హెచ్పిసిఎల్ సేల్స్ ఆఫీసర్ బి.సురేష్ కుమార్. శ్రీలేఖ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు, పెన్స్,పెన్సిల్ ఇవ్వడం జరిగింది. స్కూల్ వంట సామాగ్రి స్టవ్వులు పాతర్లు. డొనేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ హెచ్పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ జి.రవి,స్కూల్ టీచర్ మురళి. అంగన్వాడి స్కూల్ టీచర్ మేకల లక్ష్మీ,జితేంద్ర గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తహసీల్దార్‌గా కులశేఖర్ బాధ్యతలు స్వీకరణ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు అర్బన్ తహసీల్దార్‌గా కులశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు కలెక్టరేట్‌లో ఏఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న కులశేఖర్ సాధారణ బదిలీలలో భాగంగా చిత్తూరు అర్బన్ తహసీల్దార్‌గా నియమింపబడ్డారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ అక్రమాలకు, భూ కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వీక్షించేది లేదని, రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

## కాశీపురంలోనే పాఠశాలను కొనసాగించాలి

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలం కాశీపురం గ్రామంలో యధాతధిగా ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని కాశీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమిరెడ్డి మమత కలెక్టర్‌కు సోమవారం తిరుపతిలో జరిగిన గ్రీవెన్స్‌డేలో విజ్ఞప్తి చేశారు. కాశీపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను కొండాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో కలపడం వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు, అసౌకర్యానికి గురవుతారన్నారు. వాస్తవ పరిస్థితులను పరిగణ లోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ మమత వివరించారు. జాంద్రపేటలోని ప్రాథమిక పాఠశాలను కాశీపురంలోని ప్రాథమిక పాఠశాలలో కలిపి అక్కడే ఆ పాఠశాల కొనసాగిస్తే, రెండు గ్రామాల విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్‌కి సర్పంచి విజ్ఞప్తి చేశారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అక్కడ ఈ పాఠశాలను కలపడం వలన ఒక్కొక్క సబ్జెక్టుకు ఉపాధ్యాయులు ఉంటారు, రవాణా సౌకర్యంకి ప్రభుత్వం నగదు అందిస్తుం దన్నారు. సర్పంచ్ స్పందిస్తూ కాశీపురంలో పాఠశాల కొనసాగించడం ఉత్తమం, విద్యార్థులకు సౌకర్యం అని తెలుపగా కలెక్టర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మమతా తెలిపారు. ఎమ్మెల్యే కూడా ఈ విజ్ఞప్తిని పరిశీలించాలని సర్పంచ్ మమత కోరుతున్నారు.



## పార్టీ సంస్థాగత ఎన్నికలపై కమిటీలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పార్టీ సంస్థ గత ఎన్నికలతో నాయకులు, కార్యకర్తలు సముచిత ప్రాధాన్యం ఇస్తుందని నియోజకవర్గం పరిశీలకులు శివకోటా రెడ్డి, విజయబాబు పేర్కొన్నారు. సోఎమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో నియోజకవర్గం పరిధిలోని మండలాల పరిశీలకులు, మండల పార్టీ అధ్యక్షులతో పార్టీ సంస్థగత ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను పరిశీలకులు సన్మానించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు మండల పరిధిలో పార్టీ సంస్థగత ఎన్నికలు మండలాల వారీగా పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. వీరంతా మండలాలో గ్రామ స్థాయి నుండి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎంపిక చేసి కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపుతారన్నారు. గ్రామ పార్టీ అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శి, పార్టీ కుటుంబ సభ్యులు అందరూ మండల పరిశీలకులు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో పాల్గొని మండల కమిటీ సభ్యుల ఎంపిక చేయాలన్నారు. 18వతేది ఉదయం చిట్లమూరు, మద్యాహ్నం కోట మండలం, 19వతేది ఉదయం చిల్లకూరు మండలం, మద్యాహ్నం వాకాడు మండలం 23వ తేది ఉదయం గూడూరు టౌన్, మధ్యాహ్నం గూడూరు రూరల్ మండలం సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్రాలు ద్వారా యూరియా పంపిణీ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసలిపేడు రైతు భరోసా కేంద్రం సిబ్బంది కె.వినూత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముసలిపేడు. సరస్వతి కండ్రిగ గ్రామ రైతులకు యూరియా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వినీత్ కుమార్ రెడ్డికి రైతులు ధన్యవాదములు తెలపడం జరిగింది. రైతులు సకాలంలో రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి ముందుగా నగదు చెల్లించి సకాలంలో యూరియాను సద్వినియోగం చేసుకోగలరని రైతులకు తెలియచేయడం జరిగింది.

# పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ-135, పంచాయతీ రాజ్ - 22, పోలీస్- 11, రిజిస్ట్రేషన్ శాఖ- 2, జాతీయ రహదారులు- 1, సర్వే శాఖ- 5, స్కిల్ డెవలప్మెంట్-1, సివిల్ సప్లయ్-16, సాంఘిక సంక్షేమశాఖ-2, డిఆర్‌డిఏ-6, రుయా ప్రభుత్వ ఆసుపత్రి- 3, జల వనరులశాఖ-2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-10, టిటిడి-3, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-1, ఆర్టీసీ-1, ఎండోమెంట్-1, గ్రామ, వార్డ్ సచివాలయం శాఖ-3, ఏపిఐఐసి -1, రూరల్ డెవలప్మెంట్- 5, ట్రైబల్ వెల్ఫేర్- 1, విద్య శాఖ- 26, విద్యుత్ శాఖ-4, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ-3, కో ఆపరేటివ్ సొసైటీస్-1, మెడికల్ ఎడ్యుకేషన్- 2, బి సి వెల్ఫేర్- 4 వెరసి మొత్తం 307 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలి: విజయ్ కుమార్ నాయుడు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మనిషి మనుగడ సాధించి అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు వెల్లడించారు. ఎంఈఓ (2) చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఓజిలి మండలం లోని పున్నెపల్లి గ్రామంలోహైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్' పేరిట విద్యార్థినీ విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్యయాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ముఖ్య తిథులుగా పాల్గొన్నారు. అనంతం వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫారం, బెల్ట్, షూస్, స్కూల్‌బ్యాగ్స్ స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఏ లక్ష్యం పెట్టుకుని చదువుతున్నారో ఆ లక్ష్యం కోసం నిత్యం చదువుకోవాలన్నారు. ఇప్పటి నుంచి అనుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగితే అది సాధించడం కష్టం ఏమీ కాదన్నారు. చదువుతో పాటు నైపు ణ్యాలు నేర్చుకోవాలని సూచించారు.

### విద్యతోనే అభివృద్ధి సాధ్యం:పాడి వెంకటసుబ్బయ్య యాదవ్

విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతోందని, చైతన్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ తెలియజేశారు.

### విద్యార్థులు ఇష్టంతో చదవాలి: సత్య వరప్రసాద్ నాయుడు

కృషితో నాస్తి దుర్భిక్షం అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాదించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ కంకణాల సత్యవరప్రసాద్ నాయుడు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటోలకు డిజిటల్ నెంబర్ల పంపిణీ

### ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి
### ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆధ్యాత్మిక నగరంలోని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు భరోసా కల్పించడానికే ఆటోలకు ఈ డిజిటల్ నెంబర్లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. సోమవారం రిజర్వ్ పోలీస్ గ్రౌండ్ లో ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణమాచారి ఆధ్వర్యంలో నగరంలోని ఆటోలకు డిజిటల్ నెంబర్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే ప్రయాణికులు ఆటోలలో ఎక్కిన సమయంలో వారిని సురక్షితంగా గమనించేందుకు ఈ డిజిటల్ నెంబర్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రయాణికులు ఆటోలో ప్రయాణించేటప్పుడు ఆటోకు సంబంధించిన డ్రైవరుతో పాటు ఆటో పూర్తి వివరాలను క్యూఆర్ కోడ్ తో ఉంటుందన్నారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా క్యూఆర్ కోడ్ను స్కాన్ ఫోటో తీసుకున్న యెడల ఆటో డ్రైవర్ ఓనర్ల యొక్క పూర్తి వివరాలు అందులో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. క్యూఆర్ కోడ్ గూగుల్ లెన్స్ ద్వారా స్కాన్ ద్వారా పనిచేస్తుందని ఎస్పీ చెప్పారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు ఒక చోట నుండి మరొక చోటికి వెళ్లే సమయంలో లొకేషన్ అత్యవసర సమయాన్ని మాత్రమే ట్రాక్ లొకేషన్ తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వెంటనే ఆ సమాచారం పోలీస్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఆటోలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ యొక్క ప్రవర్తన, మీ అభిప్రాయాలను రేటింగ్ ద్వారా తెలియజేయవచ్చునని చెప్పారు. ఆటోలో ప్రయాణించినప్పుడు ఎవరైనా డ్రైవర్లు ఇబ్బంది పెట్టిన అశోక్ కలిగించిన వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ఆటో ఓనర్లు కానీ డ్రైవర్లు కానీ డిజిటల్ నెంబర్లను తీసుకోవాలంటే ఆటో ఓనర్ డ్రైవర్లు తమ వాహనం యొక్క పూర్తి వివరాలతో పాటు ఆధార్ కార్డులను డ్రైవింగ్ లైసెన్స్ ను పాస్పోర్టతో ట్రాఫిక్ పోలీసులకు అందజేయాల్సి ఉంటుందని చెప్పారు. కావున నగరంలోని ఆటో యమానులు డ్రైవర్లు తమకు సహకరించి నేరాల నియంత్రణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రవి మనోహరాచారి, నాగభూషణరావు డి ఎస్ పి లు భక్తవత్సలం, శ్యామసుందర్, చంద్రశేఖర్, ట్రాఫిక్ సిఐ





## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మూడు చెక్కులను పంపిణీ చేశారు. గూడూరు మండలం కొమ్మనెటూరు గ్రామానికి చెందిన వేడిచర్లచెంచమ్మ రూ.45వేలు, కాంద్ర గ్రామానికి చెందిన కొండూరు చైతన్య రూ.10190, కొండాగుంట గ్రామానికి చెందిన పెళ్లూరు మంజుల రూ.23000 అందించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## సమస్యలు పరిష్కరించడానికి సహకరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘాల్లోని పారిశుద్ధ్యకార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని పురపాలక సంఘం కార్మికులు వామపక్ష నాయకుల ఆద్వర్యంలో ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం ఎంఎల్ఏ నివాసం వద్ద కలసిన కార్మికులు జీతాలు పెంచేందుకు 2018 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రాతపూర్వక ఒప్పందంలో సమాన పనికి సమాన వేతనం. అమలు చేయాలని కోరారు. కార్మికుల అన్ని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని కోరారు. ఇప్పటికే ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో గూడూరు మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ధారా కోటేశ్వరరావు సమ్మె నోటీసు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణం సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, కమిటీ సభ్యులు జి మణి, ఎన్ వెంకటరమణ, ఆర్ ఆనంద్, పి రాజ, పెంచలయ్య పాల్గొన్నారు.



## ఉపఖజానా అధికారిగా ఈశ్వరయ్య బాధ్యతలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఉపఖజానా అధికారిగా (ఎస్టిఓ)కే ఈశ్వరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొట్టంబేడు ఎస్టిఓగా పనిచేస్తున్న ఈశ్వరయ్య సాధారణ బదిలీలో భాగంగా సత్యవేడుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్టిఓ బదిలీపై కుప్పం వెళ్లడం జరిగింది. దీంతో ఉపఖజానా అధికారిగా నూతనంగా నియమితులైన ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ నేపథంలో స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీఓ త్రివిక్రమరావు, జూనియర్ అసిస్టెంట్ నందకుమార్, శ్రీనివాసులు ఉప ఖజానాధికారి ఈశ్వరయ్యను కలిసి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



## సబ్సిడీ వేరుశనగ విత్తనాలు తెలుగుదేశం పార్టీ నాయకులకేనా

### మాజీ సింగల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సబ్సిడీ వేరుశనగ విత్తనాలు టిడిపి నాయకులు, కార్యకర్తలకేనా అని మాజీ సింగల్ విండో చైర్మన్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రామచంద్రపురం మండలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎలాంటి ప్రోటోకాల్ నిబంధనలు పాటించకపోవడం బాధాకరమన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం నిబంధనలకు వ్యతిరేకంగా ప్రారంభోత్సవానికి ముందే కోపంలో జారీచేసి నిజమైన రైతుల కడుపులు కొడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయ శాఖ అధికారులు రాజకీయ నాయకులు ఒత్తుళ్ళకు తలొగ్గి నిబంధనలకు నీరు గారుస్తున్నారన్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నిబంధనలకు వ్యతిరేకంగా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు రుజువైతే కఠిన చర్యలు కఠిన చర్యలు చేపట్టాలన్నారు.



## పూరిల్లు దగ్ధం.. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చినతోట గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన చెంచయ్య, మైత్రి దంపతులకు చెందిన పూరిల్లు ఆదివారం రాత్రి కాలి బూడిదయ్యింది. రాత్రి దేవుడు పటాల వద్ద వెలిగించిన నూనె ప్రమీద దీపాన్ని ఎలుకులు ధ్వంసం చేయడంతో మండుతున్న దీపం పూరిల్లుకు అంటుకొని మంటలు చెలరేగి కాలిబూడిదైంది. దీంతో సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబానికి ఏఆర్డీ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. అందులో ఏఆర్డీ సంస్థ రూ.10 వేలు, గ్రామానికి చెందిన మునిశేఖర్ రూ.5వేలు అందించారు. అలాగే గ్రామంలోని పలువురు దాతలు కూడా కుటుంబానికి వివిధ రకాలుగా ఆదుకునేందుకు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్డీ సంస్థ ప్రతినిధులు రామానుజం, పర్యావరణ యువజన సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు ప్రతిరోజూ మందులు పిచికారీ చేయండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి ఉన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించడం అన్యాయం

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్‌పురం మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి ఆధ్వర్యంలో పత్రికా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ మండ లంలో గత పది సంవత్సరాలుగా ఎగువ కమ్మకండ్రిక ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వెంకటేశులును అకారణంగా, అన్యాయంగా తొలగించడాన్ని జనసేన తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ పంచాయతీలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశులు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేయడానికి వీలు లేదని, అనేకమార్లు గొడవలు పడటం, అతని ఇబ్బంది పెట్టడం, అనేక సందర్భాల్లో చేశారని తెలిపారు. ఇక్కడ ఉంటే తెలుగుదేశం అయినా ఉండాలి, లేదా జనసేన అయినా ఉండాలని అతని విధులకు అనేకమార్లు ఆటంకం కలిగించారని, దురుద్దేశపూర్వకంగా జిల్లా కలెక్టర్‌కి తప్పుడు సమాచారం అందించారన్నారు. అంబేద్కర్ సాక్షిగా ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేషులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌కు జరిగిన అన్యాయాన్ని గౌరవ ప్రభుత్వ విప్, కూటమి ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షుడు లతీఫ్, ఎస్ఆర్ పురం మండలం ఉపాధ్యక్షులు చార్లెస్, చందు, ప్రధాన కార్యదర్శి సురేష్, పుల్లూరు సర్పంచ్ పవన్, కార్వేటి నగర్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, నియోజకవర్గం బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, యువజన నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.



## డిపో మేనేజర్ మెండి వైఖరిపై నీరసన వ్యక్తం చేసిన కార్మికులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ మొండి వైఖరిని చేతిరేకిస్తూ సోమవారం నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఎ) కార్మికులు డిపో గేట్ వద్ద రెడ్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు మాట్లాడుతూ డిపోకమిటీ పిలుపు మేరకు డిఎం పనితీరుపై వెతిరేకంగా ఎర్ర బ్యాడ్జిలతో డ్యూటీలో ఉన్న తాము కొద్దిసేపు నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. డిపోలో పని చేస్తున్న కార్మికుల పట్ల డీఎం పక్షపాతంతో వ్యహరిస్తున్నారన్నారు. డిపోలో ఉన్న ఓ యూనియన్ కు అధిక ప్రాధన్యతనిచ్చి మిగిలిన వారిని చిన్న చూపు చూస్తున్నారన్నారు. డిపోలోని బస్సు సర్వీసులను డిఎం తన ఇష్టాను సారంగా నడిపికా ర్మికులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అనంతరం వాకాడు గొల్లపాళెం గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ ఛైర్మన్, టిడీపీ నాయకుడు పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డిని ఎన్ఎంయూ నాయకులు కలసి తమ గోడును వినిపించారు. ఎన్ఎంయూఎ డిపో గౌరవ అధ్యక్షులుగా నిలవాలని మనోజ్ కుమార్ రెడ్డిని కోరారు.



## తల్లికి వందనంతో పేద విద్యార్థుల చదువుకు చేయూత

### విద్యార్థులతో కలిసి సీఎం చంద్రన్న, మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే పాలాభిషేకం

### విద్యార్థులకు యూనిఫాం, స్కూల్ కిట్ పంపిణీ

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పంపిణీ చేసిన తల్లికి వందనం పేద విద్యార్థుల చదువుకు చేయూతనందుస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. వరదయ్యపాలెం మండలంలోని అంబికా పురం జడ్పీ హైస్కూల్‌కు సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సామగ్రి కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో విద్యార్థుల యూనిఫాం దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్ట్, షూ, సాక్స్, డిక్షనరీ ఉన్నాయన్నారు. అంబికా పురంలోని ఈ పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల నుండి తాజాగా తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ కావడం విశేషమని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు దిలీప్, కూటమి నాయకులు రమేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సురేష్ రెడ్డి, తులసి, పద్మనాభ రాజు, సుబ్రమణ్యం రాజు, బాల రాజు, నంద, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.





## వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులు, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్,టీజీ భరత్ లతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి టీటీడీ క్యాలెండర్ స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల కేంద్ర మంత్రి పియూస్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనం చాలా బాగా జరిగిందని అద్భుతంగా ఉందని కొనియాడారు. దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశం, సమాజం అభివృద్ధి చెందాలని శ్రీవారిని వేడుకునట్లు తెలియజేశారు. వికాసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయం సాధించాలని, విశ్వగురువుగా భారతదేశం ఎదగాలని స్వామివారిని ప్రార్థించానని పేర్కొన్నారు.

# ఇంటింటా వెలుగులు నింపుతూన్న "తల్లికి వందనం"

**– తల్లుల కళ్లలో ఆనందం**
**– చూడ చైర్ పర్సన్ కటారి హేమలత**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** గత వైసిపి పాలనలో కుదేలైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా ప్రణాళిక బద్ధంగా నెరవేర్చుకుంటూ వస్తుందని తల్లికి వందనం పథకం అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం గ్రాండ్ సక్సెస్ సాధించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి సుంకర పావని అన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,అదేవిధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు దక్కుతుందని ఆమె అన్నారు. వంద రోజులు పూర్తిగా శ్రమించి రాష్ట్రంలోని పాఠశాలల రికార్డులు పరిశీలించి ఈ పథకాన్ని వ్యూహాత్మకంగా అమలు చేసిన లోకేష్ బాబుకు ఈ ఘనత దక్కుతుందని ,తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రంలోని ప్రతి తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. ఒక కుటుంబం నుండి ఎంతమంది పాఠశాలకు వెళ్లిన ఒక్కొక్కరికి 15,000 చొప్పున నేరుగా తల్లుల ఖాతాల్లో డబ్బు జమ అవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ,ప్రతిపక్షాలు విమర్శించడానికి తావు లేకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించిన యువ నేత నారా లోకేష్ బాబుకు సాటి ఎవరు లేదని ఈ సందర్భంగా కూడా చైర్పర్సన్ కటారి హేమలత పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల సొమ్మును దోచుకుని దాచుకున్నారే తప్ప ప్రజాభివృద్ధి ఏ మాత్రం ఆకాంక్షించలేదన్నారు అలాంటివారు ఇప్పుడు రాష్ట్ర ప్రజల ముందు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ముసలి కన్నీరు ఊసరవెల్లి నాటకాలు ఆడుతున్నారని అన్నారు. ఇక వైసిపి అధికారం చేపట్టడం వారి కలగా మారుతుందే గాని ప్రజలు ఎప్పటికీ వారికి మరోసారి అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు పాలన చూసి తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా వారు గుణపాఠం నేర్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు.



## నగర పాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు తెలిపిన సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యలను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో మాజీమంత్రి ఆర్కే రోజా, సినీనటి మీనా., సినీనటి ఇంద్రజలు కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## అన్ని దానాలు కన్న అన్నదానం మిన్న

**– తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష**

తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: తిరుపతి ఆర్ సి రోడ్డు , రైతు బజార్ ప్రక్క వీధిలో వేలసి ఉన్న.. శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అలాగే తిరుపతి ప్రజలందరికీ శివానుగ్రహం కలగాలని అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పి.కుమారి, మేయర్‌కి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మేయర్ చేతులు మీదుగా అన్నదానం జరిగింది.





## ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం ఔట్సోర్సింగ్ కార్మికులందరూ మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ టెక్నికల్ జీతం నెలకు 29,200, నాన్ టెక్నికల్ జీతం నెలకు 24,500 అమలు అయ్యే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయాలి. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి. కారుణ్య నియామకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. రిటైర్డ్ అయిన కార్మికులు అందరికీ గ్రా డ్యూటీ ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం ఔట్సోర్సింగ్ కార్మికులందరూ మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి భర్త కౌన్సిలర్ మండి సుధా కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాజా, అనుభ, ప్రసాద్, మోహన్, మురళి కార్మికులందరూ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలపై ఎస్ఇ స్పందించిన తీరు హర్షనీయం

**–ఏపీఇసిఇఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలోని విద్యుత్ సంస్థలో కారుణ్య నియామకాలపై జిల్లా ఎస్.ఇ స్పందించిన తీరు హర్షనీయమని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి–3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు.కారుణ్య నియామకాల విషయంపై ఏపీ ట్రాన్స్కో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ను తమ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ద్వారా కలవడం జరిగిందన్నారు.జేఎండి హెచ్ఆర్డి ఏపీ ట్రాన్స్కో అధికారులను ఈనెల 11వ తేదీ రాష్ట్ర కమిటీ చిత్తూరు జిల్లాకు సంబంధించి కారుణ్య నియమాగాల విషయంపై మాట్లాడిన విషయాలను ఎస్.ఇ దృష్టికి తీసుకెళ్లామన్నారు.ఇందులో జిల్లాలోని పుత్తూరు, నాగలాపురం, ఐరాల, సోమల సబ్ స్టేషన్ లలో కారుణ్య నియామకాల భర్తీకి సంబంధించి విధివిధానాలు,వేకెన్సీ పొజిషన్ తో పాటు ఎక్కడ అవసరం ఉందో కూడా తెలుపుతూ విద్యుత్ యాజమాన్యానికి లెటర్ పంపమని అడగడం జరిగిందన్నారు. జిల్లాలో దూర ప్రాంతాల నుంచి విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులకు మ్యూచువల్స్ ట్రాన్స్ఫర్ లకు అనుమతి ఇవ్వాలన్నారు.చిత్తూరు జిల్లాలో సిబిడి గ్యాంగ్ కార్మికుడు గణేష్ ను విధుల్లోకి తీసుకోవాలని విద్యుత్ యాజమాన్యానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. గణేష్ను విధుల్లోకి తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యుత్ యాజమాన్యానికి వివరాలుతో కూడినటువంటి నివేదికను పంపాలని కోరామన్నారు. చిత్తూరు సిబిడి గ్యాంగ్ కార్మికుడు గణేష్ విషయంలో కాంట్రాక్టర్ మీద నివేదికను ఇప్పటికే విద్యుత్ యాజమాన్యానికి పంపించామని,పై నుండి ఆదేశాలు రాగానే సదరు కాంట్రాక్టర్ పై తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## వ్యక్తిపై దాడికేసులో నిందితులకు జైలు శిక్ష

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** 2019 వ సంవత్సరం శ్రీకాళహస్తి మండలం వాగివేడు గ్రామానికి చెందిన అశోక్ తండ్రి రమణయ్య డ్యూటీ ముగించుకొని వాగివేడుకి వెల్లుతు ఉండగా రాత్రి సుమారు 7 గంటలు సమయంలో వాంపల్లి సమీపంలో ముదాయులు 1 ఉదయ్ కుమార్, 2 సునీల్ కుమార్, 3 బాలాజీ, 4 శ్రీనివాసులు 5 సతీష్ ఈ ఐదు మంది కలిసి అతని అడ్డకించి అతనిపై దాడిచేసి గాయపరచడం జరిగింది. దీనిపై శ్రీకాళహస్తి రూరల్ పోలీసు స్టేషన్ కేసు నమోదు అయింది. సదరు కేసులో శ్రీకాళహస్తి డి.ఎస్.పి కె నరసింహామూర్తి ఆద్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా ఏపీపీ నాయిమ్ మున్నిషా వారి వదనాలుతో ఏకీభవించిన జె కృష్ణ ప్రియా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముద్దాయిలకు 6 నెలలు కారాగార శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని శ్రీకాళహస్తి రూరల్ పోలీ సులు తెలిపారు. కోర్టు కానిస్టేబుల్ లోకనాథంకు శ్రీకాళహస్తి డిఎస్పి అబినందనలు తెలిపారు.

# ప్రధానమంత్రి సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం సంప్రదాయ ఇంధన వనరులను విరివిగా వినియోగించుకోవడంలో భాగంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో "ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంప్రదాయేతర బొగ్గు, నీటి నుండి విద్యుత్ తయారు చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని, కాలుష్యము పెరుగుతుందన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం కోసమే ఇటీవల ఈ-ఆటోలు, ఈ-స్కూటర్లను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. కాలుష్యాన్ని నియంత్రించడం, సంప్రదాయ ఇంధన వనరులను సద్వినియోగం చేసుకోవడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీలతో పాటు బ్యాంకు రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సూర్యఘర్ పథకంపై ట్రాన్స్ కో ఏడీఈ ఆనంద్, ఏడీ సుబ్రహ్మణ్య ప్రసాద్ లు అవగాహన కల్పించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. సూర్యఘర్ పథకంలో భాగంగా సొంత గృహాలపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, ప్రభుత్వానికి విద్యుత్తును అందించి లాభాలు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా సూర్యఘర్ యోజన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పోరేటర్ అశోక్, భాజపా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, స్థానిక నాయకులు, డివిజన్ ఇన్చార్జులు పాల్గొన్నారు.







# పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి విద్యాధరి**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని ఇంచార్జ జిల్లా కలెక్టర్ జి విద్యాధరి వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరములో గ్రీవెన్స్ హాల్ నందు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 254 అర్జీలను స్వీకరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి విద్యాధరితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ వో మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలిపిరి హెూమం వద్ద భక్తుల కష్టాలను చూడు గోవిందా



**-టికెట్ల కేటాయింపులో పారదర్శకత లోపించింది**

**- టీటీడీ ఉద్యోగ, కార్మిక సంఘాల కందారపు మురళి**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అలిపిరి గోశాల వద్ద నిర్వహిస్తున్న హెూమశాల వద్ద ప్రతిరోజు భక్తులు తీవ్రస్థాయిలో కష్టాలు పడుతూ, మనోవేదనకు గురవుతున్నారని టీటీడీ ఉద్యోగ కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు కందారపు మురళి ఆరోపించారు. హెూమం టికెట్ల కేటాయింపు, నిర్వహణలో పారదర్శకత లోపించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, అక్రమాలను నివారించి, టికెట్లను, సౌకర్యాలను పెంచడం ద్వారా సమస్యను అధిగమించడానికి టిటిడి యాజమాన్యం కృషి చేయాలని ఆయన సూచించారు. సోమవారం ఉదయం అలిపిరి వద్ద భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దేశమంతటా టీటీడీ నిధులను ఖర్చు చేస్తున్న యాజమాన్యం అలిపిరి వద్ద హెూమ నిర్వహణకు, ఒకేసారి వేల మంది దంపతులు పాల్గొనటానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి అవకాశం ఉన్నా, గతంలో కొందరు దాతలు నిధులు కేటాయించినా... ఆ పనులపై శ్రద్ధ పెట్టకపోవడం సమంజసం కాదని అన్నారు. భక్తులు ప్రతిరోజు ఉదయం 3 గంటల నుంచి హెూమశాల వద్ద పడిగాపులు కాస్తున్నారని పసిపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ 50 టికెట్ల కోసం వందలు, వేల సంఖ్యలో భక్తులు అర్ధరాత్రి నుంచి గంటల తరబడి ఎదురు చూడటం ఎంతవరకు సమంజసం? అని ఆయన ప్రశ్నించారు.

ఆన్ లైన్ లో 150 టికెట్లు, ఆఫ్ లైన్లో 50 టికెట్లు కేటాయిస్తున్నారని, హెూమంలో పాల్గొనే వారికి దర్శనం అనుమతిస్తుండటం వల్ల దర్శనం దొరకని వారు పెద్ద ఎత్తున ఇక్కడికి చేరుతున్నారని తెలిపారు. ప్రతిరోజు పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది సిఫార్సులకు సగం టిక్కెట్లు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. హెూమంలో పాల్గొనే భక్తులకు సరైన సౌకర్యాలు లేవని, కొబ్బరి కీతులతో హెూమశాలను నిర్వహిస్తున్నారని వర్షాల సమయంలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. భద్రతాపరమైన చర్యలు చేపట్టి హెూమశాలను పటిష్టంగా నిర్మాణం చేయాలని గోశాల వెనుక ఉన్న స్థలంలో లేదా అరిపిరిలోని మరోచోట విస్తృతి పెంచాలని కందారపు మురళి సూచించారు. టిటిడి పెద్దలు సామాన్య భక్తులు ఎదుర్కొనే సమస్యలపై కేంద్రీకరణ చేస్తే సమంజసంగా ఉంటుందని అన్నారు.

# ఆటోల దొంగలు అరెస్టు.. రూ.10లక్షల విలువచేసే మూడు ఆటోలు స్వాధీనం

**- ఇద్దరు నిందితుల అరెస్ట్**



**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణం పరిసర ప్రాంతాలలో ఆటోలు దొంగతనం చేసిన తిరుపతికి చెందిన ఇద్దరు దొంగలను ఒకటవ పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఇందులో భాగంగా పోలీసు అతిధి భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒకటవ పట్టణ సీ ఐ మహేశ్వర్ మాట్లాడుతూ చిత్తూరు 1 టౌన్, చిత్తూర్ 2 టౌన్ పరిదిలో వివిధ ప్రాంతాలలో పది లక్షల 50 వేల రూపాయల విలువ చేసే మూడు ఆటోలను దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను చిత్తూరు జిల్లా వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్పి టి.సాయినాథ్ అధ్వర్యంలో, చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ. మహేశ్వర్, ఎస్ ఐ శ్రీనివాసులు ప్రత్యేకంగా దృష్టి సారించినారని, ఈ క్రమంలో సోమవారం ఉదయం రాబడిన సమాచారము మేరకు చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర్, ఎస్పై శ్రీనివాసులు 2 టౌన్ సిబ్బంది ప్రత్యక బృందాలుగా ఏర్పడి చిత్తూరు పట్టణం, కట్టమంచి వద్ద ప్రధాన నిందితుడు కొండల ఆదినారాయణ అను అతనిని పోలీసుల అదుపులోకి తీసుకొని విచారించగా రెండవ నిందితుడు చిన్నంగారి షణ్ముగం అను అతనితో కలిసి ఆటోలు దొంగతనం చేసినారని తెలుపగా మరొక బృందం తిరుపతి జీవకోన నందు చిన్నంగారి షణ్ముగం అను అతనిని కూడా అదుపులోకి తీసుకొని వారి ఇరువురి వద్ద నుండి మూడు ఆటోలు, ఆటో విడి పరికరాలు స్వాదీనము చేసుకొనడం జరిగినదని, ముద్దాయిలు ఇద్దరినీ కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. కేసు చేదించి నిందితులను అరెస్టు చేసినందుకుగాను వన్ టౌన్ సిఐ మహేశ్వర్‌ను పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అభినందించారన్నారు.

# చంద్రబాబు అంటేనే మోసం.. జగన్ అంటేనే నమ్మకం



**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**
**- ఐదు కోట్ల మంది ప్రజలను నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేశారు**
**- కూటమి మేనిఫెస్టోను గాలికి వదిలేశారు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తూనే ఉందని ఎన్నికల సమయంలో అధికారమే లక్ష్యంగా హామీలు గుప్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో 5 కోట్ల మంది ఆంధ్రులను వెన్నుపోటు పొడిచిందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సూపర్సిక్స్ సహా పలు హామీలు ప్రకటించి నేడు వాటిని అమలు చేయకుండా ప్రజలను నయవంచ నకు గురి చేస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభు త్వానికి పేదప్రజలంటే లెక్కలేనితనమని, పేదలను చిన్నచూపు చూడడం దుర్మార్గమని పేర్కొన్నారు. మూడు రాజకీయ పార్టీలు కలిసికట్టుగా కూట మి పేరిట పోటీ చేసి గెలిచిన సందర్భంలో ఏడాది ప్రభుత్వ పాలనపై ఈ సందర్భంగా జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం' అనే పుస్తకాన్ని వైకాపా నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పారంటే చేస్తారంతే అన్న నమ్మకం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రజల్లో ఉందని, అదే చంద్రబాబు నమ్మించి నిలువన మోసం చేశారని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మాజీ ఎన్టిడిసి డైరెక్టర్ మద్దాలి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి ,పట్టణ అధ్యక్షులు కలికి.మాధవరెడ్డి, రూరల్ అధ్యక్షులు వోట్టూరు.కిషోర్ కుమార్ యాదవ్, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ, ధనలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామిరెడ్డి రాజా రెడ్డి, ఎంపీపీ శేఖర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రత్నశ్రీ, 24వ వార్డు కౌన్సిలర్ దార .రవి, 14వ వార్డు కౌన్సిలర్ సులూరుపేట నియోజకవర్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్,కట్ట భవాని శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా తోడుంటే.. ఆరోగ్యం మీ వెంటే



**కుప్పం, మేజర్‌న్యూస్:** యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతుందని కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్ పర్సన్ శాంతనాగరాజ్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కుప్పం పబ్లిక్ స్కూల్,కుప్పం జూనియర్ కాలేజీలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ఈ యోగా కార్యక్రమాలు ప్రతిరోజు తమ విద్యాలయలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ యోగ సాధన ద్వారా ఆత్మవిశ్వాసం, మేధాశక్తి పెరిగి ఎటువంటి ఒత్తిడి లేకుండా రక్తప్రసరణ జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం పబ్లిక్ స్కూల్ హెడ్ మాస్టర్ వి.ధమయంతి, కుప్పం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బి సుప్రియ, నాయకులు సత్యేంద్ర శేఖర్, సుబ్రహ్మణ్యం, వేలు, రవి, ఇర్ఫాన్, నబీ, ప్రభుత్వ పరిశీలకులు ఆర్వో ఆసిప్, మోహన్ కుమార్, సుష్మ, కల్పన తదితరులు పాల్గొని పిల్లలను అభినందించారు.

## తహశీల్దార్‌కు ఘన సన్మానం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండల నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన పార్వతిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన పార్వతికి పుష్పగుచ్చం అందించి దుశాల వాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతన పరిష్కరించాలని గువ్వల రమేష్ రెడ్డి తాసిల్దార్ పార్వతిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, వేలూరు సుబ్రహ్మణ్యం, బోయకొండ సుబ్బు, రమణ, గని, కుమార్ రెడ్డి, రమణ మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమ వారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించు కున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యా హ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## తండ్రిపై దాడి చేసిన కుమారుడికి రిమాండ్

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** తండ్రిపై దాడి చేసి అతని మరణానికి కారకుడైన కుమారుడిని రిమాండ్కు తరలించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... చౌడేపల్లి మండలం ఏ కొత్తకోట పంచాయతీ అంకుతోటపల్లి గ్రామానికి చెందిన చిన్నపరెడ్డి పై అతని కుమారుడు మనోహర్ రెడ్డి మార్చి 30న తీవ్రంగా దాడి చేసి గాయపరిచాడు. దీంతో మనోహర్ రెడ్డితో పాటు అతని భార్య సరస్వతి లపై కేసు నమోదు చేశారు. చిన్నపరెడ్డి ఏప్రిల్ 9న ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చెయ్యి తీవ్ర మనోవేలకు గురై ఏప్రిల్ 21న మరణించాడు. దీంతో ఆ కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అయిన మృతుడు చిన్నపరెడ్డి కుమారుడు మనోహర్ రెడ్డిని అరెస్ట్ చేసి పుంగునూరు న్యాయస్థానంలో హాజరుపరచగా జడ్జి రిమాండ్కు ఆదేశించినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.



## ప్రజా సమస్యలు పరిష్కారం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో సమస్యలు పరిష్కారం చేయాలని తిరుపతి జాయింట్ కలెక్టర్ కు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పలు సమస్యలు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, ఓబిసి జిల్లా అధ్యక్షులు భాస్కర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తడ బాబు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నిత్యానంద, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్‌వి వైద్య కళాశాలలో డాక్టర్. ఇందిరా బాయ్ ఆడిటోరియంలో యోగా ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, పిలుపుమేరకు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఈ యోగా ఆంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మానవుడు, సంపూర్ణ ఆరోగ్యం సూత్రాలు పాటించాలంటే యోగను ప్రతిరోజు దినచర్యగా చేసుకుంటూ ఉండాలి. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని యోగా కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులకు, పలు సూచనలు, ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగాంధ్ర కార్యక్రమానికి యోగా ట్రైనర్‌గా వచ్చిన కిరణ్ కుమార్ యోగా ఆసనాలలో ఎన్నో డిప్లమాలు, డిగ్రీ చదువుల్లో,మెల్కులన్నీ తెలుసుకున్న ఒక గొప్ప యోగా ట్రైనర్, ద్వారా వైద్య విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థులకు, వైద్య సిబ్బందికి గత నెల నుండి యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సోమవారం ఎస్ వి వైద్య కళాశాలలో యోగా ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా వైద్య విద్యార్థుల చేత, వైద్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు చేత యోగాసనాలు చేయించారు. ఈ యోగా కార్యక్రమాలు ఇకమీదట ప్రతిరోజు కొనసాగుతుందని, ఈ సందర్భంగా ఎస్ వి వైద్య కళాశాల యోగా కోఆర్డినేటర్ డాక్టర్ కె రోజారమణి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె రాధా, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి ఎస్ఎన్ మూర్తి, డాక్టర్ కే రోజారమణి, డాక్టర్ రవీంద్ర, రుయా ఆస్పత్రి డిప్యూటీ సిఎస్ ఆర్ఎం.ఓ., రుయా ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కనక నరసారెడ్డి, కళాశాల సిబ్బంది, కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.

# 5కోట్ల మందికి వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరించిన మాజీ మంత్రి ఆర్ కే.రోజా

**– కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**నగరి, మేజర్‌న్యూస్:** కూటమి నాయకులు మంచి ప్రభుత్వము అంటున్నారు, ప్రజలు మాత్రం ముంచే ప్రభుత్వం అంటున్నారు. సూపర్ సిక్స్ చేసేశాము అని నిస్సిగ్గుగా చంద్రబాబు అబద్ధాలు చెప్తున్నారు. చంద్రబాబుకు అబద్ధాలు చెప్పడం వెన్నతో పెట్టిన విద్య, వెన్నుపోటు పొడవటం కూడా వెన్నతో పెట్టిన విద్య అని ముక్త కంఠంతో చెప్తున్నారు. చంద్రబాబు ఇస్తామని చెప్పిన సూపర్ సిక్స్ అమలు లేదు, నిరుద్యోగ భృతి లేదు, మహిళలకు 50 ఏళ్లకే పెన్షన్ లేదు, ఉచిత బస్సు లేదు. ప్రజలకు సెంటు భూమి ఇవ్వలేదు. సూపర్ సిక్స్ ఎగనామం పెట్టి, శుద్ధ దండగ పాలన ప్రజలు అంటున్నారు. పొదిలి పర్యటన తర్వాత భయపడి తల్లికి వందనం హడావిడిగా విడుదల చేశారు. 87 లక్షలు అందానికి పడాలి ఉండగా 57 లక్షలు మందికి మాత్రమే వేశారు. తల్లికి వందనం పథకం కాదు, తల్లికి కోతల పథకం అంటున్నారు. ఒకే ఆధార్ నెంబర్ తో 54 మందికి, 74మందికి ఎలా ఇచ్చారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి పాలనలో అమ్మఒడి వెయ్యి రూపాయలు మెయిటెన్స్ వెయ్యి రూపాయలు తీసుకుంటే.. ఈరోజు రెండు వేలు వసూళ్లు చేస్తున్నారు. ఈరోజు రెండు వేలు ఎక్కడికి వెళ్ళాయి, ఒక్క బాత్రూమ్ కట్టలేదు..ఆ రెండు వేలు ఎక్కడికి వెళ్ళాయి చెప్పాలి. టెన్త్ క్లాస్ పరీక్ష పరీక్ష పత్రాలు దిద్దటం మీకు చేతకాదు, కేంద్రీయ విద్యాలయాల్లో చదివే విద్యార్థులకు తల్లికి వదనం ఎగ్గొట్టారు. రాష్ట్రంలో బటన్ నొక్కడం మూలాన ఉన్న ముసలియమ్మ నొక్కుతుంది అన్నారం. మీరు ఒక్క ఒక్క బటన్ నొక్కడం కోసం.. నానా ఇబ్బందులు పడ్డారు. రెడ్ బుక్ రాజ్యాంగం పక్కన పెట్టి..ఎల్లో మానిఫెస్టో అమలు చేయండి. రాష్ట్రంలో విచ్చల విడిగా గంజాయి డ్రగ్స్ పెరిగిపోయాయి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై తప్పుడు కేసుకు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చేసిన అవినీతి, మోసం ఎండగడతాం ఈ కార్యక్రమం లో వైసిపి నగరి ,పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్లు , వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అలాగే నగరి నియోజకవర్గ మండల ఎంపీపీలు ,ఎంపీటీసీలు, సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి అభివృద్ధి సుధీర్ రెడ్డితోనే సాధ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని శ్రీకాళహస్తి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నారాయణపురం పంచాయతీ యూనిట్ ఆధ్వర్యంలో జింగిల్ పాల్యం, గుంటకింద పల్లి, మద్దిలేడు గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్ని గ్రామాల్లో పర్యటించి చేయాల్సిన అభివృద్ధి పనులు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు సమస్యలు తెలుసుకోవడం కోసం ఏడాది పూర్తయిన సందర్భంగా.ఓ అడుగు ముందుకు వేస్తూ గ్రామాల వైపు సమస్యలు పరిష్కారం కోసం తిరగడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు క్షుణంగా కార్యకర్తలను అడిగి తెలుసుకుని చేయాల్సిన అభివృద్ధి పనులు, అందాల్సిన సంక్షేమ పథకాలుపై కార్యకర్తలకు మనోధైర్యం ఇస్తూ.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మండలాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పరిధిలో ఉన్న టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వీర అభిమాని తొట్టంబెట్టి పవన్ కుమార్, పెంచల్ రెడ్డి, కార్యదర్శి సంగటి జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ బత్తయ్య, మునిరెడ్డి, వెంకటేశ్వర్లు (డాలర్) ,నారాయణపురం మాజీ సర్పంచ్ వెంకట ముని, మద్దు రవి, కేశవులు, తిరుపాల్, బత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేరూరులో ప్రభుత్వ భూములను కాపాడాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ దామినేటి కేశవులుతో పాటు గ్రామస్తులు తిరుపతి గ్రామీణ మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని తహసిల్దార్‌కి సోమవారం వినతిపత్రం అందించారు. పేరూరు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబరు 529/4ఎలో 0.98 సెంట్లు ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారన్నారు. సుమారు రూ.20 కోట్లు విలువైన ఆ ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు పక్కాగా స్కెచ్ వేసుకున్నారని, 2025 మార్చి 14వ తేదీన అర్ధరాత్రి 300 టిప్పర్ల మట్టిని ఆ ప్రభుత్వ భూమిలోకి తరలించి చదును పనులు పూర్తి చేశారన్నారు. ఆన్లైన్ అడంగల్ కాపీలో కూడా ఆ సర్వే నంబరు 529/4ఎలోని విస్తీర్ణం అనాదీనం (ప్రభుత్వ భూమి) గా కనబడుతోందదని, అయినా సరే ఆ భూమిలో ఆక్రమణలు జరుగుతున్నాయన్నారు. అలాగే పేరూరు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబరు 488లోని కసింకాలువ గడ్డను ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని, గతంలో ఆక్రమణలు తొలగించినప్పటికీ మళ్లీ నిర్మాణాలు చేపట్టారన్నారు. అదేవిధంగా పేరూరు సర్వే నంబర్ 2లోని చెరువు, కాలువ భూములను ఆక్రమించి అక్రమంగా కట్టడాలు కట్టారన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని వున్న ఆ సర్వే నంబరులో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగిస్తున్నా సరే రెవెన్యూ అధికారులు ఎవ్వరు పట్టించు కోవడం లేదు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు పేరూరు గ్రామంలో విలువైన భూములన్నీ కబ్జా దారులు దోచేస్తుంటే మండల రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. భూ ఆక్రమణ దారులు, రెవెన్యూ అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఆక్రమణ దారులకు సహకరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని కోట్లు విలువైన ఆ భూములను కాపాడుతూ తక్షణం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించాలని విన్నవించారు.





## విమాన ప్రమాదంలో మృతిచెందినవారికి నివాళులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుజరాత్ లోని విమాన ప్రమాదంలో మృతి చెందిన అందరికీ నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. భారత దేశంలో విమానాల సాంకేతిక పరిస్థితులపై ప్రభుత్వం పూర్తిస్థాయి అధ్యయనం జరపాలని వాటి పరిస్థితి పై భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో భారత దేశంలో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీనాథ్, కార్యదర్శి చంద్రకాంత్, గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు కేశవులు ఉడయార్, గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఈ క్రాపింగ్ పంట నమోదు తప్పనిసరి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రైతులు తమ పండించే పంటలకు ఈ క్రాపింగ్ తప్పని సరిగా నమోదు చేసుకొని వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మిట్టూరు కమ్యూనిటీ హాల్లో సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ కావాలంటే సంబంధిత సచివాలయముకు వెళ్లి ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, మధుసూదన్ రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, రెడ్డప్ప నాయుడు, త్యాగరాజు రాయల్, ప్రసాద్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ రొంపిచెర్ల మండల అధ్యక్షులు గెరిగ నాగరాజ అన్నారు. సోమవారం రొంపిచెర్ల కట్టకింద శివాలయం వద్ద బీజేపీ మండల కార్యవర్గం సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు. భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల పాలనలో భారతదేశ అమృతకాల, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషిని గురించి వివరించారు. దేశ, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నరేంద్ర మోడీ కట్టుబడి ఉన్నారని అన్నారు. దేశ ప్రజల కోసం ప్రధానమంత్రి చేసిన అభివృద్ధి పనులు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముచ్చింతల వెంకటరమణ, మండల మాజీ అధ్యక్షులు అబ్బారెడ్డి వెంకటరమణ నాయుడు, ఉపాధ్యక్షురాలు బుజ్జమ్మ, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు డి. సుభాషిణి, మండల నాయకులు భాస్కర నాయుడు, ఈ. రమణయ్య, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం మస్తాన్ యాదవ్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేట



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో సోమవారం వైఎస్ఆర్సిపి నాయకులు అకాల మరణంతో గుర్రం మస్తానయ్య యాదవ్‌కు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, దువ్వూరు గోపాల్ రెడ్డి మస్తాన్ యాదవ్ కు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట ఎన్ డి సి ఎం ఎస్ మాజీ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, చిలకా యుగంధర్ యాదవ్ , గుర్రం ధరణి యాదవ్, సూళ్లూరుపేట నాగేశ్వరావు చెట్టి, గుర్రం శివ యాదవ్, ఆర్‌టీసి సుబ్రమణ్యం యాదవ్, సుధాకర్ యాదవ్ , కృష్ణ యాదవ్ తదితరులు నివాళులు అర్పించారు.

తగ్గువారిపల్లి పంచాయతీ సెక్రటరీ శేషు ను సన్మానించి బి.లోకనాథ నాయుడు

## పంచాయతీ సెక్రెటరీ శేషుకు సన్మానం



**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లి పంచాయతీ సెక్రెటరీ శేషు ను స్థానిక ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణిప్రియ, ఉమాపతి, షబీర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్తింపజేయాలి

**-అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లో పసి పిల్లలను తీర్చిదిద్దే అంగన్వాడీ మహిళల పిల్లలకు మాత్రం సంక్షేమ పథకాలు వర్తింప చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని, ఒంటరి మహిళలు, వితంతువులు, కూడా పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) తిరుపతి నగర అధ్యక్షురాలు ఆర్. సుజాత, కార్యదర్శి కె.నాగరత్న డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేసిన అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రతినెల సకాలంలో జీతాలు, టి ఏ బిల్స్,అద్దెలు అందడం లేదని మండిపడ్డారు. అతి తక్కువ వేతనాలతో విపరీతమైన పని ఒత్తిడితో వివిధ రకాల అనారోగ్య సమస్యలకు అంగన్వాడీ వర్కర్లు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీపీలు, షుగర్లు ఇతర మానసిక ఇబ్బందులకు గురవుతున్న అంగన్వాడీలకు పాలకులు మాయమాటలు,మోసపూరిత హామీలతో మోసం చేస్తూనే ఉన్నారని చెప్పారు. అంగన్వాడీలలో ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్లు అందడం లేదని ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలు కూడా దక్కడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు. సంక్షేమ పథకాలను కూడా తమకు అందకుండా అడ్డుకుంటే మాత్రం భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) తిరుపతి నగర కోశాధికారి ఇ.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో దుబాయ్ నుంచి సురక్షితంగా స్వస్థలానికి యువకుడు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పరాయి దేశంలో చిక్కుకున్న యువకుడికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అండగా నిలిచారు. దుబాయ్ నుంచి సురక్షితంగా యువకుడిని చిత్తూరుకి రప్పించారు. సురక్షితంగా ఇల్లు చేరడంతో దిలీప్ సోమవారం చిత్తూరు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు చెర్లోపల్లికి చెందిన దిలీప్ మాట్లాడుతూ మెకానిక్ ఉద్యోగం ఇప్పిస్తామని కొన్ని నెలల క్రితం దుబాయ్ పంపారని తీరా అక్కడికి వెళ్లాక వెట్టిచాకిరీ పనులు చేయించారని, సరైన తిండి పెట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పాడు. ఈ పరిస్థితుల్లో తనను కాపాడాలని స్థానిక తెదేపా నాయకుల ద్వారా చిత్తూరు ఎమ్మెల్యే ని సంప్రదించామన్నారు. ఎమ్మెల్యే స్పందించి దుబాయ్ లోని ఇండియన్ ఎంబసీతో మాట్లాడి దిలీప్‌ను సురక్షితంగా ఇండియాకు రప్పించారు. తనను సురక్షితంగా రప్పించిన ఎమ్మెల్యే వారికి దిలీప్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెంట్ల మాయమాటలు నమ్మి.. లక్షల ఖర్చు ఖర్చుపెట్టి మోసపోతున్నారని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సరైన పత్రాలతో, ప్రభుత్వ శాఖల ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేయాలన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలం లోని అప్పినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు పంపి ణీ చేశారు. పాఠ్య పుస్తకా లు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీలు, బ్యాగు, వంటి వస్తువులను విద్యార్థి మిత్ర కిట్లద్వారాను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా భివృద్ధికి అనేక చర్యలను చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు రామకృష్ణ, ధనంజయ, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నందున ప్రతి విద్యార్థి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, వైస్ చైర్ పర్సన్ జ్యోతి, గ్రామ పెద్దలు అశోక్ కుమార్, రాధాకృష్ణ, ఉపాధ్యాయులు శంకరప్ప, ప్రసన్న, ప్రసాద్, సోమశేఖర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేమన విజ్ఞానకేంద్రంలో కంప్యూటర్ శిక్షణ

**-సర్టిఫికెట్ల పంపిణీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రెండు నెలలపాటు నిర్వహించిన కంప్యూటర్ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి మొత్తం 71 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా,46 మంది విద్యార్థులు తుది పరీక్షకు హాజరయ్యారు. అలాగే టాలీ కోర్సుకు 10 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, అందరూ పరీక్షలు రాశారు. ఇలా మొత్తం 56 మంది విద్యార్థులు కోర్సును విజయవంతంగా పూర్తి చేసారు. కోర్సు పూర్తి వారందరికీ సర్టిఫికెట్లు అందజేయబడినాయి. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞానకేంద్రం గౌరవ సలహాదారులు టెంకాయల దామోదరం వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున పాల్గొని ఉత్తీర్ణులైన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి ప్రిన్సిపాల్ పి.పంచముఖేశ్వరరావు, అధ్యాపకులు జయశంకర్, వినయలత,ప్రమోద్ పాల్గొనడం జరిగింది. విద్యా రంగంలో సామాజిక అభివృద్ధికి దోహదపడేలా వేమన విజ్ఞాన కేంద్రం చేపట్టిన ఈ చర్యలు నిజంగా ప్రశంసనీయమైనవని హాజరైన వారు కొనియాడారు.



## కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మామిడి రైతులకు కష్టాలు తప్పడం లేదని వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చందు రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే మామిడి రైతులకు తీవ్ర నష్టం జరగతా ఉందని, మామిడి రైతుల కష్టాలను పట్టించుకునే నాయకుడే లేక రోడ్డు ఎక్కిన పరిస్థితి ఈరోజు నెలకొంది అన్నారు. గత ప్రభుత్వంలో తోత పూరి 20000 30,000 40 వేలకు అమ్మి రైతులు లాభాల్లో పుంజుకొని సంతోషంగా ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఇటీవలే రైతులు సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాకు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతులకు ఏ న్యాయం చేశారని ప్రశ్నించారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన సీఎం చంద్రబాబు సైతం జిల్లా ప్రజల కష్టాలను గాలికి వదిలి యోగా ఆంధ్ర కార్యక్రమాలు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రతి ఏటా రైతులు మామిడి పంటలో లక్షలు ఖర్చు చేసి కోతకి వచ్చే సమయంలో రేటు లేక రోడ్డుకే పరిస్థితి ఈ ప్రభుత్వంలో నెలకొనిందని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ఫ్యాక్టరీల వద్ద లోకల్ లీడర్లు టోకెన్ లలో అడ్డదారులు తొక్కుతున్నారని సామాన్య రైతులకి టోకెన్ లు అందడం లేదని వాపోయారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.



ఫోన్ ద్వారా 12 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఆదిలక్ష్మీ, కుడితి సుబ్రమణ్యం కోరారు. నగరంలోని కుమ్మరి తోపు నందు అదనంగా పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని, సంజయ్ గాంధీ కాలనిలో ఓ మహిళ అక్రమ నిర్మాణం చేపట్టి హాస్టల్ నిర్వహిస్తున్నారు ఆక్రమణలు తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద కాలువలు శుభ్రం చేయించాలని, కరకంబాడి డి మార్ట్ పక్కనున్న ప్రాంతంలో వేర్వేరు పేర్ల మీద బిల్లులు వస్తున్నాయి ఒకే పేరు మీద వచ్చేలా చూడాలని, రైల్వేకాలనిలో తవ్వి వదిలేసిన కాలువలు పూడ్చాలని, గిరిజన కళాశాలకు యుడిఎస్ కనెక్షన్ ఇప్పించాలని, పి.హెచ్ వర్కర్ గా పనిచేస్తూ నా భర్త మరణించాడని, తనకు ఉద్యోగం ఇప్పించాలని వనజ అనే మహిళ కోరారని, తనకు ఆస్తి లేకున్నా ఆన్లైన్ లో చూపించడం వలన తనకు పింఛన్ రావడం లేదు సరి చేయించాలని, జర్నలిస్ట్ కాలనిలో కుక్కల బెడద తగ్గేలా చూడాలని, తెలుగుతల్లి విగ్రహంకు కలశం ఏర్పాటు చేయాలని, బస్టాండ్ సమీపంలోని రోడ్లలో గుంతలు పూడ్చాలని, సత్యనారాయణ పురం వద్ద వేసిన కొత్త రోడ్డు నందు నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, కాటన్ మిల్లు నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.

# 'ప్రైవేటు' దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించి ఇరుకు గదుల్లో 30 నుంచి 50 వరకు విద్యార్థులను కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్ధమయ్యేదెలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరో వైపు కొన్ని పాఠశాలలో వేలాది మంది విద్యార్థులుంటే టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు పదుల సంఖ్యలో ఉండటంతో క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు.




**షాపులుగా మారిన పాఠశాలలు...** పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచే ప్రైవేటు పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పాఠశాల ప్రారంభం నుంచి విద్యార్థుల స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయుల ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతన్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలుపెట్టాల్సిన ఉపాధ్యా యులు టై, బెల్టులు, యూనిఫాం,షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పటంతో విద్యార్థులు తల్లిదండ్రులపై ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.

**అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల పట్టింపేది?...** కూలీ, నాలీ పనులు చేసుకొని పిల్లలను చదివించాలనే తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికంగా ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ పాఠశాలల వైపు కన్నెత్తి చూడటం లేదని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. దీంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై దృష్టి సారించి నివారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రైవేటు పాఠశాలలపై వెంటనే డీఈఓ చర్యలు తీసుకోవాలి**
**భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు యు.గణపతి**

ప్రైవేట్ స్కూల్స్ పిల్లలని వారి తల్లితండ్రులను ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు, యూనిఫామ్ పేరుతో దోపిడీ చేస్తుంటే కనీసం స్పందించలేని పరిస్థితి లో విద్య శాఖ ఉంది, స్కూల్స్ ఎలాంటి స్టేషనరీ కానీ యూని ఫామ్ కానీ అమ్మకూడ దని పక్క నిబంధనలు వున్నా, డీఈఓలు ప్రైవేటు విద్యాసంస్థ లపై దాడులు చేసి వీటిని అరికట్టేందుకు



ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. చిత్తూరు జిల్లా హెడ్ క్వార్టర్, అన్ని మండలాలలో తదితర ప్రాంతాల్లో నిబంధనలకు భిన్నంగా జరుగుతుంది. తక్షణమే డీఈఓ పట్టణంలోని అన్ని ప్రైవేట్ విద్య సంస్థలని పర్యటించి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యల దోపిడీకి అడ్డు కట్టు వేయాలని కోరుతున్నాము. అలాగే ఫీజులపై కూడా నియంత్రణ విధించాలని కోరుతున్నాం.

# మామిడి తోటను ధ్వంసం చేసిన ఏనుగులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ మండలంలోని మొసలి మడుగు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి అడవిలో నుంచి వచ్చిన గుంపు ఏనుగులు గ్రామానికి చెందిన ఉమాపతి నాయుడు అనే రైతుకు చెందిన కోత దశలో ఉన్న 5 ఎకరాల మామిడి తోటలోనికి ప్రవేశించి కోత దశలో ఉన్న 4ఎకరాల్లో మామిడి కొమ్మలను విరిచేసి అందులోని కాయలను ఆరగించి మిగిలిన కాయలను నేల పాలు చేసి కాళ్ళతో తొక్కి పూర్తిగా నష్టపరచడమే కాకుండా



ఎండకు వర్షానికి దాపుగా వేసుకున్న చిన్న గుడిసెను కూడా ధ్వంసం చేశాయి. ఈ నష్టమైన 4 ఎకరాల మామిడి తోట సుమారు 2 లక్షల రూపాయలు నష్టం జరిగిందని రైతు ఆవేదనతో వ్యక్తం చేశారు. అదే విధంగా పక్కనే నున్న గిరిజ అనే రైతు పొలంలో వేసిన మడిని తొక్కి అక్కడున్న కొబ్బరి చెట్లను విరిచేసి నష్టపరిచాయి. ఈ విషయాన్ని అటవి శాఖ అధికారులకు తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న సెక్షన్ ఆఫీసర్ రమేష్, బీట్ గార్డ్ యుగంధర్‌లు వచ్చి ఏనుగుల వలన నష్టమైన మామిడి, మడి పంటను పరిశీలించి రైతులకు నష్టం కలిగిందని దాని నివేదిక ప్రభుత్వానికి పంపి ప్రభుత్వం ద్వారా రైతులకు తగిన నష్టపరిహారం తప్పక ఇప్పిస్తామని రైతులకు సర్ది చెప్పి పంచనామా పత్రాన్ని రైతులకు అందజేశారు. రైతులు పంటకు పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలు చేతికొచ్చే సమయంలో ప్రతి యేటా ఏనుగుల వలన వేసిన పంటలు పూర్తిగా నష్ట పోతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో ఏనుగులు రాలేదు కానీ ప్రస్తుతం మామిడి సీజన్ కాబట్టి ఇప్పుడు మళ్ళీ మొదలైనాయి. గత వారం రోజులుగా ఏదో ఒక చోట నష్టం చేస్తున్నాయి. అటవి శాఖ అధికారులు వారి సిబ్బంది కూడా ప్రతి నిత్యం పొలాల వద్ద ఉంటున్నా కూడా మరోవైపున వస్తున్నాయి. రాత్రి కూడా ఇందిరానగర్ వైపు వస్తాయని అక్కడ నిఘా ఉన్నారు. కానీ మరోవైపు నుంచి వచ్చినాయి. కానీ మామిడి కోతల సీజన్లో రాత్రికి కూడా ఏనుగులు మళ్ళీ వచ్చి నష్ట పరుస్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఏనుగులు పంటపొలాలపై రాకుండా వాటిని అదుపు చేసి అడవికి ఆనుకుని వున్న ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల

(మొదటిపేజీ తరువాయి)

మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్నిర్మాణం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వర్ఝుల రవి టిటిడి ఛైర్మెన్, ఈఓల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఛైర్మెన్ కోరారు. ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక లక్ష్మీ, ఎస్.నరేష్ కుమార్, ఎండోమెంట్ కమీషనర్ కె.రామచంద్ర మోహన్, ఎఫ్ఏ అండ్ సీఏఓ ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో వెంకటసునీల్, గవర్నింగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లో పసి పిల్లలు ను తీర్చిదిద్దే అంగన్వాడీ మహిళల పిల్లలకు మాత్రం సంక్షేమ పథకాలు వర్తింప చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, కూడా పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐఎఫ్టియు తిరుపతి జిల్లా అధ్యక్షురాలు జి భారతి డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోమవారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయ సూపర్వైజర్ మారియమ్మకు అందజేశారు.

ఈ సందర్భంగా జి.భారతి, సహాయ కార్యదర్శి స్వర్ణ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రతినెల సకాలంలో జీతాలు, టి ఏ బిల్స్, అద్దెలు అందడం లేదని మండిపడ్డారు. అతి తక్కువ వేతనాలతో విపరీతమైన పని ఒత్తిడితో వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్న అంగన్వాడీ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేశారు. బీపీలు, షుగర్లు ఇతర మానసిక ఇబ్బందులకు గురి అవుతున్న అంగన్వాడీలకు పాలకులు మాయమాటలు, మోసపూరిత హామీలతో మోసం చేస్తూనే ఉన్నారని చెప్పారు. అంగన్వాడీలలో ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్లు అందడం లేదని ప్రభుత్వం అందించే ఇతర సంక్షేమ పథకాలు కూడా దక్కడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు. సంక్షేమ పథకాలను కూడా తమకు అందకుండా అడ్డుకుంటే మాత్రం భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభ, శాంతి, కుమారి, కల్పన, వసంత, పద్మ, మీనాక్షి పార్వతి జయంతి తేజ జ్యోతి, మణి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

### - ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్

**బంగారుపాలెం మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గ బంగారు పాలెం మండలంలో సోమవారం నాడు ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న తిరుపతిలో జరగబోయే బీసీ ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆల్మండ్ రాజు ఏపీ ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి సూళ్లూరుపేట ఎక్స్ ఎమ్మెల్యే డాక్టర్ పరసారత్నం పిలుపునిచ్చారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఈ కార్యక్రమం బంగారుపాలెం మండలంలో బుస నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ బీసీ ఆత్మగౌరవ సభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు అనంతరం బీసీ సంక్షేమ జాతీయ నాయకులు ఆల్మన్ రాజ్ మాట్లాడుతూ బీసీ అంటే బ్యాక్వర్డ్ క్లాసెస్ అని అర్థం బ్యాక్వర్డ్ క్లాసెస్ ను అండ్ టెక్ బీసీలు అని పిలిచేవారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత బీసీలలో ఒక్కో రాష్ట్రంలో వారి సామాజిక విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ స్థితిగతులను బట్టి వారిని ఎస్సీ, ఎస్టీలుగా మిగిలిన వారిని బీసీలను అధర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఓబీసీలుగా పిలవడం జరిగింది అప్పుడు కానీ ఇప్పుడు కానీ బిసి, ఎస్సీ, ఎస్టీ ఓబీసీలనే అర్థం ఉదాహరణకు మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కొలి కులం యూపీ రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో ఉన్నారు కానీ ఇతర రాష్ట్రాలైన గుజరాత్ మహారాష్ట్ర తదిత రాష్ట్రాల్లో ఓబీసీల జాబితాలలో వస్తారు ఆంధ్రప్రదేశ్లో ఎస్టీలుగా ఉన్నారు. అదేవిధంగా రజక కులం ఆంధ్రప్రదేశ్లో ఓబీసీలుగా ఉన్నారు, కానీ అదే రజకులు కేరళ తో పాటు అనేక ఉత్తరాది రాష్ట్రాలలో ఎస్సీలుగా ఉన్నారు బోయ కులం కర్ణాటకలో ఎస్టీ జాబితాలో ఉన్నారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఓబీసీలుగా ఉన్నారు ఇలా ఒక్కొక్క రాష్ట్రంలో ఓబీసీలుగా, వారే ఎస్సీలుగా, వారే ఎస్టీలుగా, పరిగి పరిగణింప పడుతున్నారు. అలానే ఓబిసి, ఎస్సీ, ఎస్టీలు, దేశవ్యాప్తంగా ఒకటే వర్గం కాదా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ మంత్రి డాక్టర్ పరసరత్నం, బీసీ సంక్షేమ జాతీయ నాయకులు బిసి తిరుపతి జిల్లా కల్లూరు నాగరాజు గౌడ్, జానపద జాతీయ కళాజాత అధ్యక్షులు యాదగిరి, రఘునాథ సింగ్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ నాగరాజు, గౌడ్, చిత్తూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బస నాగరాజుగౌడ్, బిసి గీత కార్పొరేషన్ డైరెక్టర్ నీరజక్షలు గౌడ్, బీసీ నాయకులు మురళి గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి దాసు, బీసీ నాయకులు ఉమా శాంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు

## పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి

### - సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌కు వినతి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాయలసీమ జిల్లాలకే తల మాణికంగా ఉన్న రుయా ఆసుపత్రిలో గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో సోమవారం ఉదయం రుయా సూపరింటెండెంట్ కు సిఐటియు ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే వేణుగోపాల్, ఏఐటీయూసీ మెడికల్ అండ్ హెల్త్ కార్యదర్శి పి మహేంద్ర ఇరువురు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఏ వన్ సర్వీసులో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదని వీరికి తక్షణమే జీతాలు చెల్లించాలని అన్నారు. పెరిగిన ధరలతో ఇంటి అద్దెలు కట్టలేక, స్కూలు ఫీజులు కట్టలేక కార్మికుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇచ్చేదే చాలీచాలని జీవితమని ఆ జీతాలు కూడా సక్రమంగా సమయానికి ఇవ్వకపోతే కార్మికులు ఏమి తిని బ్రతకాలని ప్రశ్నించారు. ఇంటి దగ్గర నుంచి రుయా ఆస్పత్రికీ డ్యూటీ కి రావాలన్నా తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆటో చార్జీలకు 50 నుంచి వంద రూపాయలు అవుతున్నదని ఆ డబ్బులు కూడా అప్పు చేసుకోవాల్సి వస్తున్నదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు చెల్లించడం, పీఎఫ్ డబ్బులు జమ చేయడు, ఈఎస్ఐ కి డబ్బులు జమ చేయడు ఏ వన్ సర్వీసు కాంట్రాక్టర్ కి సమయం అయిపోయిన తిరిగి మళ్లీ కాంట్రాక్టు కట్టబెడుతున్నారంటే ఇందులో ఏ మతలబుందనీ అన్నారు. అగ్రిమెంటులో 220 మంది దగ్గర పని చేయించాలని ఉంటే కేవలం 80 మంది దగ్గర మాత్రమే పని చేయిస్తు దోచుకుంటున్నాడని కార్మికులు తక్షణం వారికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి పని భారాన్ని తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పూనుకుంటామని తెలిపారు. స్పందించిన సూపరింటెండెంట్ రెండు రోజులలో పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించడం కోసం ప్రయత్నం చేస్తామని పిఎఫ్, ఈఎస్ఐ డబ్బుల సమస్యను కూడా త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆకర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి బుజ్జి కార్మికులు నిర్మల, ఉషారాణి, భాను, అనురాధమ్మ, రమణమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారాయులుకి 5 సీల్ లైనర్ అందజేసిన కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతిభా వంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్ తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అందజేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు శ్రీకాళహస్తి మండలం , ఆంజనేయ పురం గ్రామస్తుడైన సుబ్బారాయులు విభిన్న ప్రతిభావంతునికి ఎంపి లాడ్స్ ద్వారా సుమారు రూ. 5 లక్షల 70 వేలు. విలువైన సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ వారు తయారు చేసిన హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ప్రతిభా వంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ ప్రొపరైటర్ రాజు, ఇంజనీర్ చెంచల్ భారత్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం చెందిన పార్వతి మొదటి జన్మదిన సందర్భంగా ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పై పుస్తకం విడుదల

**పలమనేరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ రూపొందించిన పుస్తకాన్ని పలమనేరు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ, నాయకులు, కార్యకర్తలుతో కలసి ఆవిష్కరించారు. కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారు. వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం అన్నారు. వైయస్ఆర్‌సిపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించిందన్నారు. చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందన్నారు. ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోందన్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని, చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయుడు, భాస్కర్ రెడ్డి, మండి సుధా, రాజారెడ్డి, రఘునాథ్, ప్రహల్లాద, ఎస్ కే ఎస్ జాఫర్, గిరి రాజారెడ్డి, చలపతి రెడ్డి, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, రవి, హైదర్, ముజ్జు, షరీఫ్, శ్యామ్ , నవీన్ కుమార్, రహీం ఖాన్, శ్రీరాములు రెడ్డి, రెడ్డప్ప రెడ్డి,వైఎస్ఆర్ సీపీ అనుబంధం విభాగాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

